# DASHABDI UTSAVULU (2022 - 2023)

నవతెలంగాణ

## విద్య ఒక్కటే అభివృద్ధి మంత్రం



● ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అందె సత్యం

నవతెలంగాణ-ధూల్‌పేట్

విద్య ఒక్కటే అభివృద్ధి మంత్రమని ప్రముఖ విద్యావేత్త, విశ్లేషకులు డాక్టర్.అందె సత్యం అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ సిటీ కళాశాలలో విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యతోనే వ్యక్తిగత సమున్నతి ఉందన్నారు. సామాజిక ఉన్నతితోపాటురాష్ట్ర,దేశ అభివృద్ధిలో భాగస్వాములం కాగలమన్నారు ఒకప్పుడు విద్య అంటే పాండిత్యమే ననుకున్నారు. అదేవిద్య లక్ష్యం అనుకున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం అదే విద్య అంటే సంపద, ప్రగతి, శాస్త్ర సాంకేతికత, విద్యకు పేదరికానికి ప్రత్యక్ష సంబంధం ఉందన్నారు. ఒక సర్వే ప్రకారం కెనడాలో 1 శాతం విద్య పెరిగితే, 2.4 శాతం శ్రామిక ఉత్పత్తి పెరిగి తలసరి ఆదాయానికి 32 బిలియన్ డాలర్లు అదనంగా సమకూరిందని అన్నారు. విద్య ప్రాధాన్యతను గుర్తిం చిన మన రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో ఒకరోజు విద్యా దినోత్సవంగా ప్రకటించటం మంచి విషయమన్నారు. తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తివంతమైన పాత్ర పోషించిన సిటీ కళాశాల ఇవ్వాళ రాష్ట్రంలో విద్యార్థుల మొదటి ఎంపికగా ఉండటం అభినందనీయమని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉన్నత విద్యా సంస్కరణల వల్ల విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలకు ప్రథమ ప్రాధాన్యతను ఇస్తున్నారని, రాష్ట్రం ఏర్పడిన తొమ్మిది సంవత్సరాలలోనే 14 కొత్త డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సభలో డాక్టర్. యాదయ్య, డాక్టర్.రత్న ప్రభాకర్, డాక్టర్.కోయి కోటేశ్వరరావు, సుమన, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్ట్రీట్ ప్లే, వ్యాస రచన పోటీలలో వివిధ కాలేజీల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

Date: 21/06/2023, Edition: HYDERABAD, Page: 1
Source : https://epaper.navatelangana.com/

సాక్షి

అర్పిత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'విద్య ఒక్కటే అభివృద్ధి మంత్రం'

చార్మినార్: విద్య ఒక్కటే అభివృద్ధి మంత్రమని ప్రముఖ విద్యావేత్త, విశ్లేషకుడు డాక్టర్ అందె సత్యం అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ సిటీ కళాశాలలో విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకప్పుడు విద్య అంటే పాండిత్యమేననుకున్నారు.. అదే విద్య లక్ష్యం అనుకున్నారు.. కానీ నేడు విద్య అంటే సంపద, ప్రగతి, శాస్త్ర సాంకేతిక, విద్యకు పేదరికానికి ప్రత్యక్ష సంబంధం ఉందన్నారు. విద్య గురించి మాట్లాడినప్పుడు జ్యోతిబా పూలే, సావిత్రీబాయి పూలేని తప్పనిసరిగా స్మరించుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తివంతమైన పాత్ర పోషించిన సిటీ కళాశాల ఇవ్వాళ్ల రాష్ట్రంలో విద్యార్థుల మొదటి ఎంపికగా ఉండటం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షతన వహించిన ప్రిన్సిపాల్ ఆచార్య బాల భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉన్నత విద్యా సంస్కరణలతో విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారని.. రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలోనే 14 కొత్త డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఈ సభలో డాక్టర్ యాదయ్య, డాక్టర్ రత్న ప్రభాకర్, డాక్టర్ కోటి కోటేశ్వర్‌రావు, సుమన, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య ఒక్కటే అభివృద్ధి మంత్రం



మాట్లాడుతున్న సామాజిక విశ్లేషకుడు సత్యం

మాట్లాడుతున్న సామాజిక విశ్లేషకుడు సత్యం

చార్మినార్, జూన్ 20 : విద్యతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని సామాజిక విశ్లేషకుడు డాక్టర్ అందె సత్యం తెలిపారు. మంగళవారం సిటీ కాలేజీలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యా దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కేరళలో మహిళా విద్యతోనే సాధికారత సాధ్యమైందన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాతే గురుకులాలు పెరిగాయని సీఎం కేసీఆర్ విద్య వ్యవస్థను ప్రత్యేకంగా గుర్తించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో స్ఫూర్తివంతమైన పాత్ర పోషించిన సిటీకాలేజీ నేడు రాష్ట్రంలో విద్యార్థుల మొదటి ఎంపికగా కొనసాగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్, యాదయ్య, రత్నప్రభాకర్, కోయి కోటేశ్వర్‌రావు.,సుమన పాల్గొన్నారు.

23 న చార్మి

